# నక్కలవారి కండ్రిగను సందర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి



కాలనీవాసులతో మాట్లాడుతున్న నారాయణ, నాయకులు

చిల్లకూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్డు వద్ద నున్న నక్కల వారి కండ్రిగను సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ సందర్శించారు. మిచౌంగ్ తుఫాన్ భీభత్సంతో ఆ ప్రాంతం నీట మునిగింది. అక్కడున్న నివాసితులు తమ వస్తువులన్నీ నీళ్లలో కొట్టుకుపోయి తినేందుకు తిండి, కట్టుకునేందుకు బట్టలేకుండా అల్లాడుతుండడం చూసి ఆయన పాలకులు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వంతో చర్చించి పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు, సిపిఐ తిరుపతి, నెల్లూరు జిల్లాల కార్యదర్శులు మురళి, దామా అంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్, జనమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కన్వీనర్ షానవాజ్, తిరుపతి జిల్లా నాయకులు సివిఆర్ కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, గీతా భాస్కర్, మురళి, అన్వేష్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# తుఫాన్ నష్టాలన్నీ...
# నాలుగు రోజుల్లో పూర్తి చేస్తాం

**-నష్టపోయిన ఏ ఒక్కరికి అన్యాయం జరగనివ్వను -తుఫాను వరద బాధితులను ఆదుకుంటాం -ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భరోసా**



ప్రజలతో కరచలనం ఇస్తూ మాట్లాడుతున్న సిఎం



వరద బాధిత ప్రాంతాలలో పర్యటిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి



గ్యాలరీని సందర్శిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

వాకాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : తిరుపతి జిల్లాలో తుఫాను వరదల కారణంగా నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామం వద్ద స్వర్ణముఖి నది వరదలకు భారీ గండి పడడంతో శుక్రవారం ఆ ప్రాంతాన్ని సిఎం జగన్మోహన్ రెడ్డి పరిశీలించారు. బాలిరెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తుఫాను వరదలు కారణంగా నష్టపోయిన ఏ ఒక్కరికి అన్యాయము జరగనివ్వను అన్నారు. కష్టం-నష్టం వస్తుంది వర్ణతీతమే బాధపడవల్సిన అవసరం లేదన్నారు. ఏ దేశంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే వాలంటీర్ వ్యవస్థ తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి వాలంటీర్ ద్వారా 2500 రూపాయిల నగదును పరిహారంగా అందజేయడం జరుగుతుందన్నారు. దెబ్బతిన్న ప్రతి రైతు బాధపడాల్సిన అవసరమే లేదని, పంట నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందజేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరాను వెంటనే ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. వరసగా వర్షాలు రావడంతో వరద బాధితులు కొరకు 92 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం అయ్యిందన్నారు. జిల్లాలో 60 వేల మంది పైసాలకు బాధితులకు 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదల పక్షంగా, తోడుగా ఉంటుందన్నారు.ఇది మీ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. స్వర్ణముఖిపై హై లెవల్ వంతెనకు 30 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. తుఫాను వరద కారణంగా దెబ్బతిన్న ఈ ప్రాంతముకు 32 కోట్ల రూపాయిలతో ప్రతిపాదనలు ఇచ్చారని వెంటనే ఆర్అండ్‌బి రోడ్లు, ఇరిగేషన్ చెరువులు, పంచాయితీరాజ్ రోడ్లు, తదితర పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. విద్యుత్ సరఫరా, త్రాగునీరు ఈ సమస్యలన్నీ నాలుగు రోజులు లోపల పూర్తవుతాయని ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణ స్వామి, మంత్రులు వనిత, కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్యేలు డాక్టర్ వెలగపల్లివరప్రసాద రావు, సంజీవయ్య, మేకపాటి విక్రమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మురళీధర్, బల్లి కళ్యాణ్, పర్వత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుందరీకరణ రాష్ట్ర చైర్మన్ దేవసేనమ్మ, నెల్లూరు జిల్లా జడ్పి చైర్ పర్సన్ అరుణమ్మ, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్, శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నారితో ముచ్చటిస్తున్న సిఎం

## ముఖ్యమంత్రిని...
# ఆర్థిక సాయం కోరిన మహిళలు

**-ఆర్థిక సహాయం చేయాలని కలెక్టర్‌ను ఆదేశించిన ముఖ్యమంత్రి**



ఆర్థిక సాయం కోరుతున్న రమణమ్మ

వాకాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన బాధితులతో ముఖా ముఖి కార్యక్రమంలో శుక్రవారం తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం పర్యట నలో ముఖ్యమంత్రిని ఆర్థిక సాయం కోరిన ఇరువు రు మహిళలు అయినా పి. రమణమ్మ భర్త గోపాలయ్య మరణించడంతో జీవనోపాధి కరువైందని, అదే విధంగా భాస్కర్ కూతురు కవిత ఇంటి పెద్ద దిక్కైన మా తండ్రి చనిపోవడంతో నా భర్తకు ఆరోగ్యం సరిలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ముఖ్య మంత్రికి ఇరువురు తెలియ జేయడంతో వెంటనే మానవత్వంతో స్పందించిన ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించగా ఇరువురికి లక్ష చొప్పున జిల్లా యంత్రాంగం తరపున ఆర్థిక సాయం తిరుపతి జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఆర్థిక సాయం అందించారు.

# విద్యానగర్‌లో సీఎం జగన్‌కు ఘనస్వాగతం

కోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో ఆయన ఉదయం కోట మండలం విద్యానగర్ లోని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, హోంశాఖ మంత్రి తానేటి వనతి, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఉన్నారు. హెలిప్యాడ్‌కు హెలికాప్టర్‌లో చేరుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ హరి నారా యణన్, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగిరి వైసీపీ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ అరుణమ్మ, ఎంఎల్‌సీలు మురళీధర్, కల్యాణ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, వైసీపీ సీఈసీ సభ్యులు ధనుంజయరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డుపై నిలబడి ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థులను చూసి అభివాదం చేశారు. హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామానికి బయలుదేరి వెళ్లారు.

# వివిధ జబ్బులుతో మరణించే సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ

**-స్విమ్స్‌లో ఫార్మకోవిజిలెన్స్, మెడికేషన్ సేఫ్టీపై 7వ వర్క్‌షాప్**



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

తిరుపతి టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ 2 నందు ఫార్మకోవిజిలెన్స్, మెడికేషన్ సేఫ్టీ అనే అంశంపై వర్క్ షాప్‌ను విజయ వంతంగా నిర్వహిస్తునట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఉషాకళావత్, వైస్ ప్రిన్సిపల్ డా. నాగరాజు, ఫార్మకాలజీ విభాగాధిపతి డా. ఉమామహేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకురాలు డా. భారతి, డెర్మాటాలజిస్టు డా. సురేఖ, శ్రీ విద్యానికేతన్ ప్రిన్సిపల్ డా.మల్లిఖార్జున, సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ప్రిన్సిపల్ నిరంజన్ బాబు, డా.విజయ్ చంద్రరెడ్డి, డా.సుభాష్, డా.పల్లవి సంయుక్తంగా కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఫార్మకాలజి విభాగాధిపతి డా.ఉమామహేశ్వరరావు ఫార్మకో విజిలెన్స్, మెడికేషన్ సేఫ్టీ అనే అంశంపై మాట్లాడుతూ వివిధ జబ్బులుతో మరణించే సంఖ్య ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా ఉందని, అదే సమయంలో డ్రగ్ రియాక్షన్ వల్ల చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు చెబుతున్నాయన్నారు. రోగులకు చికిత్సను అందించే క్రమంలో డ్రగ్ రియాక్షన్ కొన్ని సందర్భాల్లో సంభవిస్తుంటుందని, కొద్ది మంది పేషంట్లలో డాక్టర్ల సలహాలను పాటించకుండా సరైన మోతాదులో మందులను తీసుకోకపోవడం వలన వెంటనే రియాక్షన్ వస్తుంటుందని, కొంత మందిలో అసలు ఉండకపోవచ్చునని తెలిపారు. అంతిమంగా, ఫార్మాకోవిజిలెన్స్ ఫార్మాసూటికల్ ఉత్పత్తులకు సంబంధించిన ప్రమాదాలను గుర్తించడం, రోగులకు వచ్చే హాని ప్రమాదాన్ని తగ్గించడం కంపెనీలు ప్రపంచ వ్యాప్త చట్టాలు, నిబంధనలు, మార్గదర్శకత్వంతో తమ సమ్మతిని అంచనా వేయడానికి సమగ్ర ఔషధ భద్రత, ఫార్మాకోవిజిలెన్స్ ఆడిట్‌ను తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా నిత్యం మందుల వాడకంపై రోగులకు అవగాహన కల్పిస్తున్న మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్‌కి స్విమ్స్ డైరెక్టర్, వైస్ చాన్సలర్ డా. ఆర్‌వి కుమార్‌కి ఫార్మాకాలజీ విభాగం కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫార్మకాలజీ విభాగం క్లినికల్ ఫార్మాసిస్టు జె. సుచిత్ర, ఫార్మకాలజీ విభాగం వైద్యులు, వివిధ ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు అన్ని విభాగాలకు చెందిన వైద్యులు పిజి వైద్య విద్యార్థులు, విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# కాణిపాకంలో అయ్యప్ప భక్తుల రద్దీ



కాణిపాకం, డిసెంబర్ 8 ప్రభాతవార్త: కాణిపాకం వినాయక స్వామి అలయం శుక్రవారం అయ్యప్ప భక్తుల రద్దీతో కిటకిటలాడింది. గత కొద్ది రోజుల క్రితం కార్తీకమాసం సందర్భంగా శబరిమల ఆలయంలో దర్శనాలు ప్రారంభం కావడంతో భక్తులు పెద్దఎత్తున తరలివెళుతున్నారు. శబరిమల దర్శనంకు వెళ్ళే అయ్యప్పభక్తులు ముందుగా విఘ్ననాయకుడైన కాణిపాకం వినాయకునికి దరి శ్నించుకోవడం ఆనవాయితీ. ఈమేరకు శుక్రవారం అయ్యప్ప భక్తులు వివిధ ప్రాంతాల నుండి స్వామిదర్శనం కోసం భారీగా తరలివచ్చారు.

# క్షేత్ర స్థాయిలో ఓటర్ల క్లైమ్‌లు పరిష్కారం

**- జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు డాక్టర్ పోలా భాస్కర్**





గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు

చిత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త: క్షేత్ర స్థాయిలో క్లైయిముల పరిష్కరిం చడంలో బిఎల్ ఓలు, బిఎల్ఎలు సమన్వయంతో విధులు నిర్వ హించి బూత్ స్థాయిలోనే సమస్యలను పరిష్కరిం చాలని కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు డాక్టర్ పోలా భాస్కర్ అన్నారు. జిల్లా సచివాలయంలోని సమావేశ భవనంలో శుక్రవారం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024పై కాలేజియేట్ ఎడ్యు కేషన్ కమీషనర్, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీల కులు డాక్టర్ పోలా భాస్కర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్‌తో కలిసి ఎఇ ఆర్‌ఓలు, తహసిల్దార్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు డాక్టర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024 ప్రక్రియకు సంబంధించి సంబంధిత ఇఆర్‌ఓలు, ఎఆర్‌ఓలు, తహసిల్దార్లు, బిఎల్‌ఓలు ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వర్తించాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బిఎల్‌ఎలను నియామకం కోసం జాబితాలను ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఓటర్ల జాబితా తయారీపై అవగాహన పెంచుకోవాలన్నారు. యువ ఓటర్ల నమోదు ప్రక్రియలో జిల్లా మెరుగైన స్థానంలో వుందని, ఇందుకు సంబంధించి అందిన క్లైములను సకాలంలో పరిష్కరించాలన్నారు. అందిన ప్రతి క్లైయిమును క్షుణ్ణంగా పరిశీలించడానికి బిఎల్‌ఓలు ఇంటింటికి వెళ్ళి పరిష్కరించేలా నాణ్యతతో క్లైయిముల పరిష్కారం వుండాలన్నారు. బల్క్‌గా వచ్చే క్లైయిముల పరిష్కారంలో త్రిసభ్య కమిటీ పరిశీలించిన అనంతరం కమిటీ నిర్ణయం మేరకు చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేస్తూ అభ్యర్థనలను పరిష్కరిస్తామన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మొత్తం 15,49,152 మంది ఓటర్లు వున్నారని, ఇందులో 7,63,671 మంది పురుషులు, 7,81,887 మంది స్త్రీ ఓటర్లు, 108 మంది ట్రాన్స్ జెండర్లు, 3,486 మంది సర్వీస్ ఓటర్లు వున్నాం న్నారు. 1,762 పోలింగ్ స్టేషన్లకు 1,762 బిఎల్‌ఓలు, ప్రతి 10 పోలింగ్ స్టేషన్లకు ఒక సూపర్‌వైజర్ చెప్పున 175 మంది సూపర్‌వైజర్లను నియమించామ న్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024లో భాగంగా 10 అక్టోబర్ 2023న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశామని, ఇందులో అభ్యంతరాలు స్వీకరణకు 27 అక్టోబర్ 2023 నుండి 9 డిసెంబర్ 12 వరకు సమయం ఇవ్వడం జరిగిందన్నారు. నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీల్లో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా చేసి 5 జనవరి 2024న తప్పులు లేని తుది జాబితాను విడుదల చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఇన్‌ఛార్జీ డిఆర్‌ఓ శివయ్య, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, నగరి ఆర్డీఓ సుజన, పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ భవానీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, పరదేశి(కాంగ్రెస్), అట్లూరి శ్రీనివాసులు(బిజెపి), ఉదయ్ కుమార్ (వైకాపా), ఇతర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మిచెంగ్ తుఫానుతో విద్యుత్‌శాఖకు రూ.కోటి నష్టం



విద్యుత్ పునరుద్ధరణలపై సూచనలిస్తున్న డైరెక్టర్

శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : మిచెంగ్ భారీ తుఫాను కారణంగా శ్రీకాళహస్తి, తొట్టం బేడు, ఏర్పేడు, కెవిబిపురం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల్లో తుఫాను తాకిడికి విద్యుత్ శాఖకు రూ.కోటి నష్టం వాటిల్లినట్లు డైరెక్టర్ ఎన్‌వి.సుబ్బరాజు, తిరుపతి రూరల్ డిఈఈ వాసురెడ్డిలు తెలిపారు. మండలాల్లో సుమారు 200పైగా విద్యుత్ స్తంభాలు మరియు వ్యవ సాయ మరియు గ్రామాలకు సంబందించి ట్రాన్స్ ఫార్మర్లు 100 పాడయ్యారని, వీటికి సంబంధి ంచిన విద్యుత్‌తీగలు పూర్తిగా పాడయి ఉన్నాయ న్నారు. మిచాంగ్ తుఫాను ముందస్తు హెచ్చరి కలుపై అధికారుల నుంచి జారీ అయిన వెంటనే డైరెక్టర్ సుబ్బరాజు రెండు రోజుల నుంచి శ్రీకాళహస్తి డివిజన్‌లో స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ముందస్తు చర్యగా తగినన్ని విద్యుత్ స్తంభాలు పరికరాలు వీటతో పాటు ప్రతి మండలాలకు జెసిబి, పోల్ లిఫ్టింగ్ మిషన్లు కట్టర్లు ఏర్పాటు చేయించి పొరుగు జిల్లాల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఒక్కో బృందానికి డిఈఈ స్థాయి అధికారితో 30మంది హెల్పర్లుతో మొత్తం పర్యవేక్షణ సిబ్బందితో కలిపి 230మంది సిబ్బందితో తుఫాను తాకిడి మండలాలకు ముందురోజే వీరందరికి మండల పరిధిలో స్థావరాలను ఏర్పాటు చేసి తుఫాను తాకిడి మొదలవగానే వీరందరినీ అప్రమత్తం చేసి చెట్లు మరియు విరిగిన విద్యుత్‌స్తంభాలు విరిగిన చోట ట్రాన్స్‌ఫార్మర్లు పడిపోయిన చోట సమాచారాలను అందుకుని రాత్రిపగలు తేడా లేకుండా శ్రమించి తుఫాను రోజే అన్ని మండలాల్లో కొంత మేరకు విద్యుత్ సరఫరాను పునరుద్దరించి మరుసటి రోజు ఉదయం మరొక బృందంతో మిగిలిపోయిన గ్రామాలకు సింగల్ ఫేస్ లైటింగ్ విద్యుత్ సరఫరాను పునరుద్దరణ చేసి విద్యుత్ అధికారులు మరియు సిబ్బంది గ్రామ ప్రజలు మరియు శ్రీకాళహస్తి, సత్యవేడు ఎంఎల్‌ఏల అభినందనలు పొందినట్లు ఈఈ వాసురెడ్డి తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు...
# ప్రజా వ్యతిరేక విధానాల అవలంభిస్తున్నాయని

**-మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్**



వరద బాధితులను ఆదుకోవాలని నిరసన తెలుపుతున్న మాజీ ఎంపి చింతామోహన్

గూడూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : వర్షాలు తగ్గి మూడు రోజులు అవుతున్న గూడూరు శ్రామిక్ నగర్‌లో సమస్యల పరిష్కారానికి అధికారులు కాని నాయకులుగాని ఎవరు స్పందించకపోవడం శోచనియమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల అవలంభిస్తున్నాయని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ వెల్లడించారు. భారీ వర్షాలతో గూడూరు పట్టణంలో దెబ్బతిన్న శ్రామిక్ నగర్‌లో మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ పర్యటించారు. నివాసాల వద్దకు వెళ్లి స్థానికుల నుండి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని దీంతో శ్రామిక్ నగర్‌లో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. వర్షాలు తగ్గి మూడు రోజులు కావస్తున్న ఇంత వరకు అధికారులు కాని మంత్రులు గాని ఎందుకు పర్యటించలేదని ప్రశ్నించారు. ధరలు విపరీతంగా పెరిగిపోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో సరైన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు.పర్యటనలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి,నాయకులు పూల చంద్రశేఖర్, నాగభూషణం, తాబద్దీన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరి మృతి!

వి.కోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



వి.కోట – పలమనేరు జాతీయ రహదారిలో మద్దిరాళ్ల వద్ద రెండు టువీలర్లు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. కృష్ణాపురంకు చెందిన అల్తాఫ్ అలీ (40) సొంత పనుల నిమిత్తం వి.కోటకు టు వీలర్‌లో వస్తూ ముందర వెళ్తున్న ఆటోను ఓవర్ టేక్ చేస్తుండగా ఎదురుగా వి.కోట వైపు నుంచి ఇద్దరు వ్యక్తులు టువీలర్‌లో వచ్చి వేగంగా అల్తాఫ్ అలీ వాహనంను ఢీకొన్నాడని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది.

## పేద మహిళకు ఎమ్మెల్సీ భరత్ తల్లిచే ఆర్థికసాయం

కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



గుడుపల్లె మండలం ఆవులతిమ్మనపల్లిలో నివాసం ఉన్న శివమ్మ అనే ఒంటరి పేద మహిళకు ఎమ్మెల్సీ భరత్ తల్లి పద్మమ్మ పదివేల వంతున ఆర్థికసాయం అందించారు. శివమ్మ ఇల్లు కట్టుకోలేని దుస్థితిలో ఉన్న నేపథ్యంలో ఇంటి మరమ్మత్తుల కోసం పద్మమ్మ పదివేల సాయంను అందించారు. దీంతో శివమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో విస్తృతంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

కుప్పంరూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర పేరిట ప్రచార రథంలో కేంద్ర పథకాలు ప్రజలకు వివరిస్తున్నారు. శుక్రవారం గరిగచీనేపల్లి, ఉర్ల ఓబనపల్లి పంచాయతీలతో పాటు గుడుపల్లె మండలం పిబివాడ,సంగనపల్లిలో ఈ కార్యక్రమం జరిగింది. కుప్పం బిజెపి ఇన్‌చార్జ్ శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తులసినాథ్, గుడుపల్లె అధ్యక్షుడు రామచంద్ర, ఎంపిడిఓ శంకర్, ఇఒపిఆర్‌డి విజయదత్, సిడిపిఓ అరుణశ్రీ, ఎఓ అమృతవల్లి, కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారంకు నూతన బోరు

– మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్

కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



కుప్పం మున్సిపాలిటీ పరిధిలో రానున్న వేసవి దృష్ట్యా మంచినీటిసమస్యపరిష్కారంకునూతనబోర్లు ఏర్పాటుచేయిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. శుక్రవారం మొదటి వార్డు పరిధి బండశెట్టిపల్లిలో నూతన తాగు నీటి బోరు డ్రిల్లింగ్ పనులను ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ పద్మిని ఠాకూర్ పూజ చేసి ప్రారంభించారు. ఈసం దర్భంగా ఛైర్మన్ మాటాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా నీటిని వృధా చేయరాదని సూచించారు. అన్నివార్డుల్లోను అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్ జగదీష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ప్రభుత్వం

వరదయ్యపాలెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

వరదయ్యపాలెం మేజర్ పంచాయతీలోని బొప్పన గురురత్నం బిజిఆర్ ఎస్టీ కాలనీలో పునరావాస కేంద్రంలోని వరద బాధితులకు ప్రభుత్వ సహాయం నగదు రూపంలో అందజేస్తున్న జడ్పిటిసి వెంకటేశ్వర్లు, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, విఆర్ఓ, సునీత, వాలంటీర్ తనూజ్‌లు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలన దినోత్సవంపై అవగాహన

వరదయ్యపాలెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం డిసెంబర్ 9వ తేది సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద అవినీతి నిరోధక శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు, ప్రజలకు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ (సిసిఆర్) సంస్థ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుత్తి త్యాగరాజు మీడియా ముఖంగా జిల్లా అధికారులకు తెలియజేసారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ 14400 నెంబర్‌ను ప్రకటించిన విషయం గుర్తు చేశారు. అవినీతి చేస్తూ ఏసీబీకి పట్టుబడిన లంచగొండి అధికారులను టర్మినేషన్ చేసి, పింఛన్ రాకుండా చేసే చట్టం తీసుకురావాలని అంతర్జాతీయ అవినీతి నిరోధక వారోత్సవాలలో భాగంగా సిసిఆర్ సంస్థ తరపున వినతిపత్రాలు సమర్పిస్తున్నట్లు గుత్తి త్యాగరాజు తెలిపారు.

## నిత్యాన్నదాన పథకానికి రెండు లక్షలు విరాళం

కాణిపాకం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తురాలు శుక్రవారం రెండు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు పుట్టపర్తి గోవిందపేటకు చెందిన ఎల్లమ్మ అనే భక్తురాలు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు రెండు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈఓచే అరగొండ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

తవణంపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త:



మండలంలోని అరగొండ బాలురోన్నత పాఠశాలను జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన పాఠశాలలోని రికార్డులను, ఉపాధ్యాయుల హాజరు పట్టీని తనిఖీ చేశారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టీలను పరిశీలించారు.అలాగే తరగతిలోని విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన ఏవిధంగా జరుగుతున్నదని అడిగి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన చేయాలని సూచించారు. అలాగే పాఠశాలలో నాడు–నేడు కార్యక్రమం ద్వారా జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి పెండింగ్‌లో వున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంభందిత అధికారులకు సీఈఓ ప్రభాకర్‌రెడ్డి సూచించారు.ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, ఎంఈఓ హేమలత, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా తవణంపల్లె ఎంపీడీఓ కార్యాల యంను కూడా జడ్పీసీఈఓప్రభాకర్‌రెడ్డితనిఖీచేశారు. ఈసమావేశంలో తహశీల్దార్ గుణశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో జిల్లా ఎస్పీ

కాణిపాకం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ అధికారులు, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్లుకు ఈవిఎంల వినియోగంపై అవగాహన

తవణంపల్లె, డిజెంబర్ 8 ప్రభాతవార్త:



నూతన ఓటర్లుకు ఈవిఎంల ద్వారా ఓటు వేయడంపై మండల రెవెన్యూ అధికారులు తొడతర గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ వెంకట రమణ ఆధ్వర్యంలో నూతనంగా ఓటర్లుగా నమోదు చేసుకున్న వారు ఈవిఎంల ద్వారా ఓటు ఎలా వేయాలనే దానిపై మాక్ పోలింగ్ ద్వారా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక విఆర్ఓ నేతాజీ, సర ్పంచ్ రాధిక, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గంగమాంబ విగ్రహ ప్రతిష్ట

శాంతిపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



మండలంలోని రాళ్లబూదుగూరులో శ్రీ ఊరిగంగమాంబ ఆలయంలో అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను శుక్రవారం ఘన ంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు అప్పన్నస్వామి అధ్వర్యంలో ప్రాత:కాలపూజ, ప్రాణప్రతిష్ట, నాడీసంధానం, హోమాలు, పూర్ణాహుతి, అభిషేకం, గోపూజ, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం జరిపారు. కార్యక్రమంలో గందోడి మునివెంకటప్ప కుటుంబీకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## 11న రుద్రాభిషేకం

చిత్తూరురూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణం గిరింపేటలోని శ్రీ సత్యసాయి సేవా మందిరం నందు మాస శివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 11వ తేది ఉదయం భక్తుల చేతుల మీదుగా రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మధుసూదనం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగలరని కోరారు.

## శిశుసంక్షేమం ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ లక్ష్యం

చౌడేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



శిశుసంక్షేమం ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి గాజుల రామ్మూర్తి అన్నారు. పట్టణంలోని నేతాజీనగర్, చాకలివీధుల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో సాక్ష్యం–అంగన్‌వాడీ పోషణ్ 2.0 పౌష్టికాహారాన్నందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తోందనీ, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ గర్భవతులకు శీమంతం చేసారు. అనంతరం పౌష్టికాహారం, బాలామృతం వంటివి పంపిణీ చేసారు. సర్పంచు శ్రీరామ్‌భరత్‌వరుణ్, హెచ్‌డిఎస్ ఛేర్మన్ కళ్యాణభరత్, ఎంపిటీసీ తొండా శ్రీరాములు, అంగన్‌వాడీ కార్యకర్తలు భార్గవి, లక్ష్మీదేవి, ఆయా పరిధిలోని గర్భవతులు, బాలింతలు, స్థానికులు పాల్గొన్నారు.

## రాహుకాలాభిషేకానికి విశేష స్పందన

బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 8 ప్రభాతవార్త :

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన రాహోకాలాభిషేకానికి విశేష స్పందన లభించింది. ఉదయాన్నే వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో పలు కార్యక్రమాలు జరిగాయి. అనంతరం పుష్కరిణీ వద్ద ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. నవీన్‌కుమార్ అనే భక్తుడు అన్నదాన శిబిరానికి కూరగాయలు విరాళంగా అందించాడు. ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

## హిందూ సాంప్రదాయ చిహ్నాలు దేవాలయాలు

–60 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు



**చౌడేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** హిందూ సాంప్రదాయానికి, చరిత్రకు చిహ్నాలుగా దేవాలయాలు నిలుస్తాయని జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తి, వైకాపా మండలాధ్యక్షుడు కూరపర్తి అంజిబాబులన్నారు. స్థానిక మండల పరిపాలనా భవనంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించబోయే దేవాలయాలకు ప్రతిపాదనలు తీసుకొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలున్న కాలనీల్లో దేవాలయాలను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సర్పంచులు, ఎంపిటీసీ సభ్యుల నుంచి మండల వ్యాప్తంగా 60దేవాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయన్నారు. సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, హెచ్‌డిఎస్ ఛేర్మన్ కళ్యాణభరత్, ఎంపిటీసీ తొండా శ్రీరాములు, మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం వద్ద భూసమస్య పరిష్కారం

**చౌడేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** స్థానిక అంబేద్కర్‌భవనం వద్దగల భూసమస్యకు పరిష్కారం లభించింది. సాంఘీకసంక్షేమశాఖ డిడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో భవన పార్కింగ్‌కు స్థలంతోపాటు సిమెంట్ రోడ్డు సమస్య పరిష్కారమయినట్లు అంబేద్కర్‌భవన వ్యవస్థాపక అధ్యక్షుడు బ్యాంకు రెడ్డెప్ప తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సాంఘీక సంక్షేమశాఖ పుంగనూరు అధికారి నరసింహులు, శ్రీరామ్‌గోపి, బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యురాలు లక్ష్మీదేవీ, చెన్నరాయుడు, కూరపర్తి శ్రీనివాసులు, తాతయ్య, సర్వేయర్ గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అరగొండ పర్యటన రద్దు

తవణంపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి భగవత్ కరాద్ మండల పర్యటనకు రద్దయింది. ఈనెల 9న పర్యటించను న్నట్లు జిల్లా యంత్రాంగానికి సమాచారం రావడంతో మంత్రి పర్యటనకు సంభదించి ఏర్పాట్లుపై జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. అనివార్య కారణాల వల్ల మంత్రి పర్యటన రద్దయినట్లు ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్ తెలిపారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## సారొచ్చారని..రోడ్డు బాగు చేశారు

కోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను, నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించే క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో కోట మండలం విద్యానగర్ నుంచి గుంటలుగా ఉన్న రోడ్లను ఆర్అండ్‌బి అధికారులు రాత్రికి రాత్రే చదును చేసి బాగు చేశారు. దీంతో ముఖ్యమంత్రి రాక సందర్భంగా రోడ్లు బాగుపడ్డాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## టిడిపి నాయకుల గృహ నిర్బంధం

కోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



కోట మండలం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం చేరుకున్నారు. ఇక్కడి నుంచి ఆయన బయలుదేరి వాకాడు మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు కోట తెలుగుదేశం పార్టీ నాయకులు జలీల్ అహ్మద్‌బాషా, ఎంపిటిసి షంషుద్దిన్ తదితరులను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.

## సాయినగర్‌లో మంచినీటి సరఫరా

సూళ్లూరుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయినగర్ ప్రాంతంలో శుక్రవారం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా చేశారు. గత ఐదు రోజులుగా మంచినీరు లేక ఇబ్బంది పడుతున్న సాయినగర్ వాసులకు మంచినీటి సరఫరా చేసినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి ఏజీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కొట్టుకుపోయిన కాళంగి

– నీట మునిగిన వరి పంట

తడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



తడ మండల పరిధిలో కాళంగి నది పలుచోట్ల గట్లు కొట్టుకుపోవడంతో వందలాది ఎకరాల వరిపంట నీట మునిగింది. మిచౌంగ్ తుపాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో తడ మండలంలో వేలాది ఎకరాల పంట నష్టం ఏర్పడింది. అయితే అందులో ప్రధానంగా కాళంగి నది, పాముల కాలువల వద్ద పంట పాడైపోయింది. తడ మండల పరిధిలోని రైల్వేలైన్‌ను ఆనుకొని ఉన్న పులివేంద్ర, కొండూరు, గ్రద్దగుంట, చేనిగుంట తదితర గ్రామాల్లో పంట నష్టం జరిగి రైతులు కోలుకోలేని స్థితిలో పడ్డారు. పులివేంద్ర సమీపంలో కాళంగికి పడిన గండ్లు పంట పొలాలను ముంచెత్తాయి. పలుచోట్ల ఇసుకమేటలు ఏర్పడ్డాయి. రైతులు లబోదిబోమంటున్నారు. పంటనష్టం వివరాలు అంచనా వేస్తున్నట్లు వ్యవసాయాధికారి కాంచన తెలిపారు.

## నార్తు గిరిజన కాలనీలో నీటి సరఫరా

కోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



మిచౌంగ్ తుపాను కారణంగా మేజర్ పంచాయతీ కోటలోని నార్తు గిరిజన కాలనీ వాసులకు మూడురోజుల పాటు మంచినీటి సరఫరా ఆగిపోయింది. శుక్రవారంతిరుపతిజిల్లాటిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, ఎంపిటిసి షంషుద్దిన్ తదితరులు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేశారు.టిడిపినాయకులు స్పందించి నార్తు గిరిజన కాలనీ వాసులకు మంచినీటి సరఫరా చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

**వెంకటగిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** రాపూర్ మండలం రావిగుంట గ్రామంలో ఎనిమిది వందల ఎకరాలకు జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని మార్పు సంస్థ అధ్యక్షులు చిగురుపాటి పవన్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు కలిసి మాట్లాడుతూ 800 ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి ఈ భూములను పేదలకు పంచాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ రద్దు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రికి సాదరంగా వీడ్కోలు

కోట,డిసెంబర్ 8 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా వాకాడు మండలం లో తుపాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ఉదయం 10.55 కి విద్యానగర్‌కు చెరుకున్నారు. బాలిరెడ్డిపాళెం గ్రామానికి వేళ్లి తిరిగి కోట మండలం విద్యానగర్‌కు 1.25 నిమషాలకు చేరుకున్నారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి జగన్‌కు ఘనంగా వీడ్కోలు పాలికారు. అనంతరం ఆయన హెలిక్టాపర్‌లో బాపట్లకు వేళ్లారు. వీడ్కలు పలికిన వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ అరుణమ్మ, ఎంఎల్‌సీలు మురళీధర్, కల్యాణ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, వైసీపీ సీఈసీ సభ్యులు ధనుంజయరెడ్డి ,వాకాడు వ్యవసాయ మార్కెటింగ్ చైర్మెన్ కొడవలూరు దామోర్ధర్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

సిఐటియు రాష్ట్ర నాయకులు తులసీ రామ్ డిమాండ్

గూడూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



ఏపిఎస్ఆర్‌టిసిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు తులసి రామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ఆర్టీసి డిపోను సందర్శించి పనిచేసే కార్మికులను కలిసి వారి సమస్యలపై ఆరాతీశారు. అనంతరం గూడూరు పట్టణ సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరకు పోరాడుతామన్నారు. గూడూరు డిపోలోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలపై మేనేజ్మెంట్‌తో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈయన వెంట సిఐటియు పట్టణ కార్యదర్శి సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలు వైర్లు మరమ్మతులు పూర్తి

చిల్లకూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



చిల్లకూరు మండలంలోని మూడు రోజులు క్రితం కురిసిన తుఫాన్ కారణంగా మండలంలోని గ్రామాల్లో 260 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అదే విధంగా 32 ట్రాన్స్‌ఫార్మర్‌లు దెబ్బతిన్నాయి. 3 కిలోమీటర్ల మేర విద్యుత్ వైరు వరదల్లో కొట్టుకుని పోవడం జరిగింది. దీంతో విద్యుత్ అధికారులు నానా ఇబ్బందులుకి గురి అవుతూ మండలంలోని 32 గ్రామ పంచాయతీలో సుమారుగా 25 గ్రామాల వరకు వేగవంతంగా మరమ్మత్తులు వేగంగా చేపడుతున్నారు. గాలి వానను కూడా లెక్కచేయకుండా సిజిఎం, ఓఎన్ఎం గురవయ్య ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. శుక్రవారం వరగలి, చింతవరం, సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేపడుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో నారుమడులు నీట మునిగి ఉన్నాయి. ప్రభుత్వం వారు 80 శాతం రాయితీతో విత్తనాలు మంజూరు చేస్తామని ప్రకటించడం జరిగింది. అదే విధంగా ఉడతవారి పాలెం, వల్లిపేడు అన్నం బాక, తణుకుమాల గ్రామాల్లో ఫారెస్ట్‌లో జమాల్ తోటలో చెట్టుపూర్తిగా నేలమట్టానికి పడిపోవడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఫారెస్ట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డిఈ ఎస్‌కె ఇస్మాయిల్, ఎడి ఎల్‌వి ప్రసాద్, ఎఈ మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజులు నుంచి త్రాగు నీటి కొరత

–టిడిపి నాయకులు నవీన్ చంద్ర వినతి

**చిల్లకూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** చిల్లకూరు గ్రామంలో గత వారం రోజులు నుండి త్రాగునీటి కొరతతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి నీటి సరఫరా అందజేయాలని స్థానిక చిల్లకూరు సచివాలయం ఇంచార్జి శివకుమార్, ఎడబ్ల్యూఎస్‌కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల్ని వారి యొక్క నిత్యవసర సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఈ నాలుగున్నర సంవత్సరం ప్రజల్ని ఇబ్బంది పెడుతూ పరిపాలిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజలు త్వరలో బుద్ధి చెప్పి గద్దెదించి ఇంట్లో కూర్చోబెట్టడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని నాయకులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ యొక్క గ్రామంలో నీటి సరఫరా ఇంటింటికి రేషన్ బియ్యం సరఫరా సరిగా అందించలేకపోవడం సిగ్గుచేటు, పొద్దున కష్టాన్ని ఏమాత్రం అర్థం చేసుకుని ఈ వైసిపి ప్రభుత్వం తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలందరూ టిడిపి వెంట ఉండి నారా చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుని ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్మూర్తి, బూత్ కన్వీనర్ నవీన్ చంద్ర, సురేష్, మధు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు జగదీష్, మురళి, సునీల్ , వంశి, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహంను ధ్వంసం చేయడం సిగ్గుచేటు

–మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



బాపట్ల మండలం, భర్తీపూడిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల పట్ల ఇలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఓటమి భయంతోనే ఇలాంటి దుశ్చర్యలను పాల్పడుతున్నా రన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ఎన్టీఆర్ స్థానాన్ని విగ్రహాల కూల్చివేతతో చేరిపేయలేరని అన్నారు. తెలుగు జాతి గర్వించే నాయకుని విగ్రహం ధ్వంసం చేయడం మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు. పేదల పెన్నిధి తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, సినిమా చరిత్రలో రాజకీయ చరిత్రలో ఆయన కంటూ ఒక స్థానాన్ని నిర్మించుకున్న ఎన్టీఆర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమని అన్నారు. ఇలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## సిఎం జగన్ ను కలిసిన నేదురుమల్లి హరిచంద్రారెడ్డి

కోట,డిసెంబర్ 8 ప్రభాతవార్త :



తుపాన్ కారణంగా నష్టా పోయిన రైతాంగాన్ని పరామర్శించేందుకు శుక్రవారం కోట మండలం విద్యానగర్‌కు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని తిరుపతి జిల్లా వైకాపా యువజన ప్రధాన కార్యదర్శి, నేదురుమల్లి హరిచంద్రారెడ్డి కలిశారు. కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాళెం గ్రామం కూడా బాగ నష్టా పోయిందని హరిచంద్రారెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. అందరకు న్యాయ్యం చేస్తామని ఈ సందర్భగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి భరసా ఇచ్చినట్లు హరిచంద్రారెడ్డి తెలిపారు.

## నేల పరిరక్షణకు సేంద్రియ ఎరువులు వాడాలి : ఏడిఏ

వెంకటగిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



నేల పరిరక్షణకు రైతులు సేంద్రియ ఎరువులను వాడాలని ఏడిఏ డాక్టర్ ఎం. నాగార్జున సాగర్ తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన తెలుగులో వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులు పాటించాలని తెలిపారు. సమావేశం నందు మండల వ్యవసాయ అధికారి సుజాత, ఉద్యానవన శాఖ అధికారి ఆనందరెడ్డి, ఏఏబి సభ్యులు కృష్ణారెడ్డి, ఏఈఓ రామ్మోహన్,గోపి, రైతులు పాల్గొన్నారు.

## తుపాన్ బియ్యం గ్రామాలకు తరలింపు

బాలాయపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



బాలాయపల్లి తహశీల్దార్ కార్యాలయం నుండి శుక్రవారం తుపాన్ బియ్యంను ట్రాక్టర్ల ద్వారా గ్రామాలకు తరలించినట్లు డిప్యూటీ తహశీల్దార్ శిరీషా తెలిపారు. 876 కుటుంబాలకు 22 టన్నులు బియ్యం 876 కేజీల కంది పప్పు సరఫరా చేసినట్లు డిప్యూటీ తహశీల్దార్ తెలిపారు. పునరావాస కేంద్రాలకు తరలించిన కుటుంబాలకు 1 లక్ష 57 వేల 500 రూపాయిలు నిధులు వచ్చాయన్నారు. 63 మందికి 2500 మంతున అందజేసామన్నారు.

## అల్లాహ్‌పై భయం ఉండేవారు పరలోకలంలోనూ విజయులే!

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం తన చిట్టచివరి ప్రసంగంలో ఎవరైతే అల్లాహ్‌తో భయపడుతూ జీవనం గడుపుతారో వారు ఇహలోకంలోనూ పరలోకంలోనూ విజయులే అని వివరించారని హాఫీజే ఖుర్ ఆన్ మౌలాన రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్ధనల తరువాత ఆయన ప్రసంగిస్తూ మనిషిని పుట్టించిన అల్లాహ్ సకల సదుపాయాలు,సౌఖ్యాలను అందించారని మనం అన్ని అనుభవిస్తూ మనకు అందించిన అల్లాహ్ ప్రార్ధనలను విస్మరిస్తున్నామన్నారు.ఎవరైనా తన చిట్టచివరి రోజుల్లో అందించే సందేశాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని పలుపు నిచ్చారు.కానీ మన కోసం ఆహర్నిశలు శ్రమించిన సొల్లె అలాసొల్లం సందేశాన్ని విస్మరిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రతి ఒక్కరు స్వర్గం ప్రాప్తించుటకు హజ్‌యాత్రను సాగించాలి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని ఈ నెల 20న చివరి తేది అని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలుపు నిచ్చారు.

## 10న గిరి ప్రదక్షిణం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 8 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తీశ్వరుని ఆలయం చుట్టు ఉన్న సుమారు 21 కిలో మీటర్ల కైలాగిరి పర్వతపంక్తుల్లో ఈ నెల 10న గిరి ప్రదిక్షణం నిర్వహించుటకు నిర్ణయించినట్లు నిర్వాహాకులు శుక్రవారం ప్రకటించారు. ఇక్కడ గిరి ప్రదిక్షణ గురించి చాగంటి కోటేశ్వరరావు ప్రకటించటమే కాకుండా ఆయన శిష్యబృందంచే ప్రతి ఏడాది కార్తిక మాసంలో నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది నిర్వహింపజేస్తున్నారు.ఈ నేపద్యంలో ఈ ఏడాది ఆదివారం గిరి ప్రదక్షిణకు సన్నాహాలు చేస్తున్నారు. చలికాలం కావటంతో విశేష స్పందన లభిస్తుందని భావిస్తున్నారు.ఉదయం గురువాణి సొసైటి సారధ్యంలో 200 మంది బయలుదేరుతారని వివరించారు.

## ఆరు మద్యం బాటిల్ స్వాధీనం

**వరదయ్యపాలెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**

వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరు పంచాయతీ పరిధిలోని వికెఆర్‌వై కాలనీలో ఓ దుకాణంలో బెల్ట్ షాప్ నిర్వహణ పై కన్నేసిన పోలీసుల ఆరు మద్యం బాటిల్‌లు స్వాధీనం చేసుకుని విక్రయిస్తున్న అతన్ని అదుపులోకు తీసుకున్నట్లు ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## 10వ తేది నుండి వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర

**వరదయ్యపాలెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



వరదయ్యపాలెం మండలంలో ఈ నెల 10వ తేది నుండి 24వ తేది వరకు వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు వేలూరు పురుషోత్తం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనే అధికారుల వివరాల కోసం వరదయ్యపాలెం ఎంపిడిఓ సుబ్రమణ్యంని బిజేపి నాయకులు కలిసి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా కార్యదర్శి కె. డిల్లీ ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి వి. సూర్యనారాయణ పాల్గొన్నారు.

## సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన జడ్పీ ఛైర్మన్

**చిత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో తుఫాను ప్రభావంతో జరిగిన నష్టంను పరిశీలించడంతో పాటు సహాయక చర్యల పరిశీలన నిమిత్తం శుక్రవారం వచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు కలిశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడానికి రేణిగుంట విమానాశ్రయంకు వచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు శాలువతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెడ్మాస్టర్‌కు అంబేద్కర్ ఎక్సలెన్సీ సర్వీస్ అవార్డు

**పాలసముద్రం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

కృష్ణజిమ్మాపురం పంచాయతీ ఎస్ఆర్ కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మనోహర్‌నాయుడు ఆదివారం ఢిల్లీలో దళిత సాహిత్య అకాడమీ వారిచే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ సర్వీస్ నేషనల్ అవార్డు అందుకోనున్నారు. జాతీయ స్థాయిలో అవార్డు అందుకోనున్న మనోహర్‌నాయుడును శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు రాజేంద్రప్రసాద్, గిరిజలు, ఎస్టీయు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు. హెడ్మాస్టర్ మనోహర్‌నాయుడు ఇప్పటికే సెప్టెంబర్ 5న రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకొన్నారు. అలాగే ఎపిజె అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ భారతరత్న అవార్డును డిసెంబర్ 3వ తేదీ అందుకొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి!

**పూతలపట్టు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

చిత్తూరు-తిరుపతి రహదారిలో పూతలపట్టు మండలం రంగంపేట సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా ఒకరు తీవ్రంగా గాయపడి తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పీలేరు నుండి వస్తున్న ఈచేర్ వాహనం మోటర్ సైకిల్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంఘటనా స్థలంలోనే బంగారుపాళ్యం అమరరాజా బ్యాటరీస్‌లో విధులు నిర్వహిస్తున్న పాకాల మండలం దామలచెరువు కుక్కలపల్లి గ్రామంకు చెందిన సాయికుమార్(20), సూరినేనివారిపల్లికి చెందిన అభిలాష్(22)లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో పాకాల మండలం గుండ్లగుట్ల పల్లి గ్రామం తురకపల్లికి చెందిన బావజాన్ తీవ్రంగా గాయపడటంతో అతనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పూతలపట్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**చిల్లకూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



చిల్లకూరు మండలంలోని 30 గ్రామ పంచాయితీలో తుఫాను కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు, వరద బాధితులు సలహాలతో 9176 మందికి ఒక్క కుటుంబానికి 25 కేజీ, ఎర్రగడ్డలు 1 కేజీ, వంట నూనె 1 కేజీ, ఉల్లగడ్డలు 1 కేజీ , కందిపప్పు 1కేజీ, ఈ సరుకులన్నీ చిల్లకూరు తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ కాలనీలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మన్యం శీనయ్య, తహశీల్దార్ కె. శ్రీనివాసులు ,డిటి మస్తానయ్య, ఆర్ఐ రమ్య స్వాతి, రెవెన్యూ వైసిపి నాయకులు మనోజ్ కుమార్ రెడ్డి, అనుదీపు, విఆర్ఓలు గిద్దలూరు రమణయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో వచ్చేది.. అభివృద్ధి చేసేదిమేమే

**పెద్దపంజాణి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



వచ్చేఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని, గ్రామాలను అభివృద్ది చేసేది తామేనని మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు.పెద్దపంజాణి మండలంలోని చలమంగళం పంచాయతీలోని ఎగువ ముద్దేపల్లి,దిగువ ముద్దేపల్లి, కొత్తముద్దేపల్లి, ముద్దేపల్లి వడ్డిఇండ్లు, సూలేరుగుట్ట,చలమంగళం,చిన్నేపల్లి గ్రామాలతోపాటు రాయలపేట పంచాయతీలోని దిన్నిపల్లిలో శుక్రవారం ఆయన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి తెదేపా మేనిఫెస్టోను వివరించడంతోపాటు ప్రజాసమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్,ప్రధాన కార్యదర్శి చలపతి,నాయకులు మురహరిరెడ్డి,సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ నాయుడు, కృష్ణారెడ్డి,రుద్రమూరి నాయుడు, ముబారక్, నాగరాజురెడ్డి, భాస్కర్, ప్రభాకర్,కృష్ణపప్పు,బావాజాన్,గంగప్ప ఐటీడీపీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆదుకోవడం ఓవరం యంపిపి

**నింద్ర,డిసెంబరు 8 ప్రభాతవార్త :**



దివ్యాంగులను ఆదుకోవడం ఓ వరం అని యంపిపి దీపాజలంధర్‌రాజు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మండల విద్యాశాఖాధికారి శ్రీధర్‌రాజు అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలలో ఉత్తజేన్ని నింపి వారి ముఖాలలో వెలుగును నింపివచ్చు,పిల్లల మానసిక స్త్యైర్యాన్ని నింపవచ్చుని,పిల్లలకు అన్ని రకాల సేవలను అందుబాటులో వున్నాయని వాటిని సక్రమంగా వినియోగించకోవాలన్నారు.యంపిపి దీపాజలంధర్‌రాజు మాట్లాడుతూ భవిత కేంద్రాలలో ఈదివ్యాంగుల పిల్లలకు శిక్షణ చాలా ఉపయోగకరంగా వుందని అన్నారు.దివ్యాంగుల పిల్లలగా పుట్టడం పెద్దనేరం కాదని వారికి అనూహ్య సామార్ధ్యం వుందని తెలిపారు.ప్రభుత్వం అనేక రకాల పథకలు అందిస్తున్నదని ఈపిల్లలకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.సహిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమగ్రశిక్ష ద్వారా అందిస్తున్న సేవలు ట్రాన్స్ పోర్టు,ఎస్కార్ట్,స్కాలర్‌షిఫ్‌లు,రీడర్,గర్ల్స్ స్టైపండ్,అలవెన్స్ ల గురించి తెలిపారు.ఈకార్యక్రమంలో సిఆర్‌పిలు సహిత ఉపాద్యాయులు వెంకటేశులు,వాసు, కిషోర్‌కుమార్,గీత,తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

## ఫార్మసీ డిప్లొమా కోర్సుకు స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి మహిళావర్సిటీ, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**

ఎన్‌బిఎ గుర్తింపు గల టిడిపికి చెందిన శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసీ డిప్లొమా (డిపిహెచ్) కోర్సులో ప్రవేశానికి డిసెంబరు 13వ తేదిన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తారన్నారు. ఇంటర్మీడియట్‌లో ఎంపిసి లేదా బైపీసీ ఉత్తీర్ణత పొందిన ఆసక్తి గల విద్యార్థినులు విద్యార్హత సర్టిఫికెట్ల ఒరిజినల్, 3 సెట్ల జిరాక్స్ కాపీలతో నేరుగా హాజరుకావాల్సి ఉంటుంది. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన కోర్సు ఫీజుతో విద్యార్థినులకు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తారు. సీట్లు పరిమితంగా ఉన్నాయి. మరిన్ని వివరాల కోసం 9299008151, 9247575386, 8978993810 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రజలకు శుభాలుకలగాలి

**తిరుమల,డిసెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:**



కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

## కుంట్రపాకంలో... ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుక అందజేత

**తిరుపతిరూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



తిరుపతిరూరల్ కుంట్రపాకం గ్రామ పంచాయతీలో నూతన వధువరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందించే పెళ్లి కానుకను శుక్రవారం గ్రామ సర్పంచ్ రాచపాళ్యం శుభపద్మనాభరెడ్డి చేతుల మీదగా అందజేసారు. ఈ కార్యక్రమంలో తనపల్లి సర్పంచ్ సునీత సుబ్రమణ్యంరెడ్డి, దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరిమల్ల వల్లీ, వైకాపా నాయకులు లక్ష్మీప్రసాదరెడ్డి, రఫీ, అన్వర్, రాజేంద్ర, భాస్కర్‌రెడ్డి, చినబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

**పుత్తూరురూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త:**



పుత్తూరు మండలం తడుకు పంచాయతీ పరధిలోని వేణుగోపాలపురంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు పోలా భాస్కర్ ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు సూచనలు ఇచ్చారు. డోర్‌టు డోర్ విచారణ సందర్భంలో బీఎల్‌వోలు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. వయసుపైబడిన ఓటర్లకు సంబంధించి ప్రస్తుత ఫోటోలను అప్‌లోడ్ చేయాలని తద్వారా ఏదైనా అనుమానాలు ఉంటే నివృత్తి అవుతుందన్నారు. ఫామ్ సిక్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట వెంట ఆర్డీవో సృజన, తహసీల్దార్ పరమేశ్వరస్వామి, కమిషనర్ కె.ఎల్.ఆర్.రెడ్డి తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**పుత్తూరురూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇళ్ళ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామకృష్ణాపురం సర్పంచ్ విరిత సూచించారు. శుక్రవారం సర్పంచ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం, తాగునీటి ట్యాంకు పరిసరాలు, వీధుల్లో తుఫాను కారణంగా పేరుకుపోయిన చెత్తాచదారాన్ని తొలగించారు. పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో వార్డు మెంబరు హేమంత్, అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపంను వెలిగించి ఆలయ ఛైర్మన్

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



కార్తీమాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలోని ఊంజల్‌సేవ మండపం ఎదురుగా శుక్రవారం ఆకాశదీపాన్ని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరుతారకశ్రీనివాసులు విచ్చేసి ఆకాశదీపాన్ని వెలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం శివకేశవులకు ఎంతో ప్రీతిపాత్రమైందని తెలిపారు. కార్తీకదీపాన్ని దర్శించుకోవడానికి ప్రతిరోజు స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు దర్శించునే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రెండు రోజుల నుంచి వర్షం తగ్గుముఖం పట్టడంతో ఆలయానికి భక్తుల సందడి నెలకొంది. కార్యక్రమంలో ఆలయన ఎసి మల్లికార్జున ప్రసాద్, దేవస్థాన పాలక మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, ప్రత్యేక ఆహ్వానసభ్యులు శ్రీదేవి, ఆలయ అధికారులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, వేదపండితులు మరియు అర్చకులు అర్ధగిరి, మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఈనెల 13న హుండీల లెక్కింపు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల హుండీలతో పాటు పరివారదేవతల హుండీలను ఈనెల 13వ తేదీన లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి కెయస్.రామారావు, డిప్యుటీ కార్యనిర్వహణాధికారి జె.వెంకటసుబ్బయ్యలు తెలిపారు. దేవదాయ, ధర్మదాయశాఖ ఆదేశాల మేరకు ఆలయంలో పనిచేస్తున్న అన్ని విభాగాలలో పనిచేసే రెగ్యులర్ సిబ్బంది తెలుపుపంచె, మరియు కండువా ధరించి ఏవిధమైన బంగారు ఆభరణాలు లేకుండా హుండీ లెక్కింపుకు ఉదయం 7గంటలకు హజరు కావాల్సిందిగా ఆదేశించారు. సిబ్బంది, ఇతరులు హుండీ లెక్కింపు సమయంలో ఏవిధమైన చోరీకి మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై క్రిమినల్ చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. హుండీ లెక్కింపుకు హజరుకాని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోడుతుందని హెచ్చరించారు.

## తెదేపా మహిళా నాయకురాలి భర్త మృతికి నివాళులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతావర్త :**



పట్టణ తెలుగుదేశంపార్టీ తెలుగు మహిళ శ్రీలక్ష్మి భర్త రాము ఆకస్మికంగా మృతిచెందడంతో ఆయన భౌతిక కాయానికి మండల ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డితో పాటు సతీమణి బొజ్జల రిషితారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, మాజీ మార్కెట్‌కమిటీ అధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు, తిరుపతి పార్లమెంటు కోశాధికారికంటా రమేష్, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్‌నాయుడు, మాజీ కౌన్సిలర్ దేవీమోహన్, మాజీ ఎంఎల్ఏ ఎస్సీవీనాయుడు తనయుడు యస్‌సివి దిలీప్, పోతుగుంట రాజేష్‌నాయుడు, భాస్కర్‌గౌడ్, పట్టణ బిసి నాయకుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి, మహేష్, పలువురు మహిళా నాయకురాళ్ళు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## తుఫాను బాధితులకు సిపాయి భరోసా

**శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



ఏర్పేడు మండలం ఏర్పేడులో తుఫాను బాధితులకు శుక్రవారం డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం సహాయం అందించారు.మండల కేంద్రంలోని150 కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 25కిలోల బియ్యం,కందిపప్పు కిలో, పామోలిన్ 500 పంపిణి చేసారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌ల సంఘాధ్యక్షుడునల్లపాళెం శివయ్య, మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## శ్రీ ఆనందవళ్ళీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన

**చంద్రగిరి, డిశంబర్ 8 ప్రభాతవార్త:**



ముక్కోటి అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఆనందవళ్ళీ అమ్మవారికి శుక్ర వారం లక్ష కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. స్వర్ణముఖీనదీ తీరాన వెలసియున్నశ్రీఅగస్త్యేశ్వరస్వామిస్వామి వారికి, అమ్మవారికి వేకువ జామున అభిషేకంజరిపించారు.తదుపరివివిధరకాల సుగంధ భరితపుష్పాలు బంగారు ఆభరణాలతో విశష అలంకరణ గావించారు. అనంతరం అమ్మవారికి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన జరిపించారు. ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు.

## గడపగడపకు మన ప్రభుత్వంవిజయవంతం చేద్దాం!

**చంద్రగిరి, డిశంబర్ 8 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపిడిఓ బాలాజీ నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 11 సోమవారం ఉదయం 9 గంటలకు పనపాకం పంచాయతీ, అరిగెలవారిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సదరు పంచాయతీ అధికారులు హాజరుకావాలని కోరారు.

## కల్యాణ వేంకన్న ఆలయంలో ఏకాదశి ఉత్సవం

**నారాయణవనం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయం శుక్రవారం ఏకాదశి ఉత్సవంతో ఆలయం కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవల తో మేల్కొలిపి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అధిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవారిని మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరువట్యం కాజ్‌వేకు తాత్కలిక మరమ్మతు పనులు

**నారాయణవనం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



మండలంలోని తిరువట్యం గ్రామానికి వెళ్లే మార్గంలోని కాజ్‌వే ఇటీవల కురిసిన భారీ వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో ప్రజలు నారాయణ వనం రావడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సర్పంచ్ నాగూరు, పంచాయతీ కార్యదర్శి కిషోర్‌కుమార్‌రాజు శుక్రవారం జెసిబి సాయంతో కొట్టుకుపోయిన కాజ్‌వేను బాగు చేశారు. దీంతో శుక్రవారం సాయంత్రం నుంచి రాకపోకలు ప్రారంభమైనది. పంచాయతీ కార్యదర్శిని ప్రజలు మెచ్చుకున్నారు.

## దళితవాసులకు టిడిపి నేతలు సాయం

**నారాయణవనం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



మండలంలోని పాలమంగళం దళితవాడ కురిసిన తుఫాన్ వర్షంతో గ్రామం మొత్తం నీట మునిగిన విషయం పాఠకులకు విధితమే. సుమారు 150 మంది బాధిత కుటుంబాలకు మండల తెలుగు యువత అధ్యక్షులు బిఎ నరేష్, మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు బిట్ర బాలసుబ్రమణ్యంలు బియ్యం, కందిపప్పు, నూనె, కూరగాయాలకు డబ్బులు పంపిణీ చేశారు. సుమారు 1.20లక్షల రూపాయాలతో ఆదుకోవడం నట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మండల టిడిపి కార్యవర్గ సమావేశం

**నారాయణవనం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని నారాయ ణవనం మేజర్ పంచాయతీలోని దూండి వినాయకుని ఆలయంలో శనివారం ఉదయం 11గంటలకు మండల టిడిపి కార్యవర్గ సమావేశం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హేమలత, నియోజకవర్గ ఇంచార్జ్ హెలన్‌లు పాల్గొంటారన్నారు. కావున ఈ సమావేశానికి మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అందరు పాల్గొనాలని కోరారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి : థామస్

**వెదురుకుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



రాష్ట్రాభివృద్ధి తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు అధికారం చేపట్టడంతోనే సాధ్యమవుతుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జీ డాక్టర్ థామస్ అన్నారు. మండలంలోని పచ్చికాపల్లంలో శుక్రవారం ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వైసీపీ పాలనలో ప్రజలు ఇబ్బందులు, కష్టలు ఎదుర్కొంటున్నారని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడం లేదని విమర్శించారు. కేవలం సంక్షేమ పథకాల పేరుతో కొందరికి బటన్ నొక్కి నగదు పంచిపెట్టడం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి మునిచంద్రారెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి మోహన్ మురళి, నాయకులు వెంకటరమణా రెడ్డి, చంగల్రాయ రెడ్డి, గాలి బాబు నాయుడు, రాజశేఖర్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

**వడమాలపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త:**



ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వడమాలపేట ఎంఈవోలు పద్మావతి, తులసిరామ్‌లు కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని వడమాల పేట భవిత కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపి గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దినకుమార్, తెలుగు ఉపాధ్యాయుడు రంగయ్య, సహిత విద్య ఉపాధ్యాయులు హేమలత, విజయకుమారి, కుమారి, సీఆర్పీలు నీలకంఠం, స్వాతి, అన్నపూర్ణ, మురళి, సురేఖ, వాసు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి జగనన్న...నియోజకవర్గానికి మధన్న

**రేణిగుంట, డిసెంబరు 8 ప్రభాతవార్త:**



పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డి ఆవశ్యకత ఉందని రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేషం అన్నారు. వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని రేణిగుంట మూడవ సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ నాగేషం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో విష్ణు చిరంజీవి, జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ రసూల్, వైస్ ఎంపీపీ సుజాత, పంచాయతీ సెక్రటరీ రవిశంకర్‌రెడ్డి, వైసీపీ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్, కో-ఆప్షన్ మెంబరు ఆసన్, వైసీపీ ముస్లిం మైనారిటీ పట్టణ ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, వార్డు మెంబర్లు ఈశ్వరి, మాబాషా, వెంకటరమణ, ఇరానీ ఖాదర్, ఈవోపీఆర్‌డీ రత్నమ్మ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## మెగా గ్రీవెన్స్, మెడికల్ క్యాంపు

**రేణిగుంట, డిసెంబరు 8 ప్రభాతవార్త:**

రేణిగుంటలో రైల్వే కల్యాణ మండపంలో శుక్రవారం మెగా గ్రీవెన్స్, మెడికల్ క్యాంపులను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గుంతకల్లు రైల్వే సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ జేఎస్ చౌహాన్, గుంతకల్లు సీఎంఎస్ డా. జి.ప్రభావతి, సీఆర్ఎస్ డా. నరసింహ నిశాంత్, రేణిగుంట రైల్వే డా. రహేన పఠాన్ పాల్గొన్నారు. రైల్వే ఉద్యోగులు, రైల్వే పెన్షనర్స్ పెద్ద సంఖ్యలో ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. అమర ఆస్పత్రి, హరిప్రియ డెంటల్ ఆస్పత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ జేఎస్ చౌహాన్ డా. జి.ప్రభావతి సన్మానించారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ గోపాల్‌సింగ్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, సంపత్, రేణిగుంట వైద్య సిబ్బంది, రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఛైర్మన్ హసన్ సాహెబ్, సెక్రటరీ జి.జయంత్‌కుమార్, ఏడీఎస్ఆర్ కోదండ రామయ్య, జాయింట్ సెక్రటరీ వి.రామూర్తి, సహాయ కార్యదర్శులు రాజేంద్రన్, పి.వెంకటేశ్వరులు, అప్పారెడ్డి, షణ్ముగం, తిమ్మారెడ్డి, జయసీలన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెళ్ళిజంట కారు బోల్తా... స్థంభించిన ట్రాఫిక్

**తొట్టంబేడు,డిసెంబర్ 8 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి-నాయుడుపేట మార్గంలోని పొయ్యకొత్తూరు వద్ద శుక్రవారం ఉదయం తిరుమలలో వివాహమైన ఓ పెళ్ళి జంట పయనిస్తున్న కారు బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కారులోని బెలూన్స్ తెరచుకోవటంతో ప్రమాదం తప్పింది.కానీ గంటల తరబడి కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్థంభించింది. అయితే వెంటనే స్పందించిన పోలీసుల చొరవతో ట్రాఫిక్‌ను పునరుద్దరించారు. కొత్త పెళ్ళి జంట కారులో నెల్లూరుకు బయలు దేరారు.కారు పొయ్యి వద్దకు వెళ్ళగా డ్రైవర్ ఎందుకు బ్రేక్ వేసారో ఏమో కానీ కారు బోల్తా పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్‌ను క్రమబద్దీ కరించారు. పోలీసుల వచ్చే సరికి జనం కారును పక్కకు తొలగించారు.మరో వాహనాన్ని క్రేన్‌ల సహాయంలో తొలగించారు.

# ఎన్‌బికెఆర్‌లో పిసిబి డిజైన్‌పై శిక్షణా తరగతులు

**కోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**
కోట మండలంలోని విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌వి టెక్నాలజీస్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో ద్వితియ సంవత్సరం అభ్యసిస్తున్న సెకండ్ ఈసిఈ విద్యార్థులకు రెండు రోజుల ప్రింటెడ్ సర్క్యూట్ డిజైన్, ఫ్యాబ్రికేషన్ తయారీపై ప్రయోగాత్మక శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్వీ టెక్నాలజీస్‌లో అసోసియేట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న బివి సుమంత్ విచ్చేసారు. ఆయన తన బృంద సభ్యులతో విద్యార్థులకు పిసిబి డిజైన్ తయారీ గురించి బోధించి, వారిచే ప్రయోగాత్మకంగా సర్క్యూట్ రూపకల్పన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిబి డిజైన్ అనేది ఇంజనీరింగ్ విద్యార్థులు నేర్చుకోవాల్సిన ప్రాథమిక




అంశమన్నారు. దీనిపై విద్యార్థులు శిక్షణలో పాల్గొని తమంతట తామే సర్క్యూట్ నిర్మాణము చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త జి. నాగార్జునరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులు పిసిబి డిజైన్ పై నిపుణత సాధించి, ఏ ఎలక్ట్రానిక్ సర్క్యూట్ నైనా, తగు రీతిలో, సులభతరముగా నిర్మించుకొనేటట్లుగా సాధన చేయాలని తెలిపారు. విద్యార్థులు ఈ పోటీ రంగంలో అకడెమిక్స్‌తో పాటు, ఎక్స్‌ట్రా కర్రికులర్ యాక్టివిటీస్‌కి కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లు అయితే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయనడంతో ఎటువంటి సందేహం లేదని కళాశాల సంచాలకులు డా. విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రారంభోత్స వానికి, కళాశాల సంచాలకులు డా.వి. విజయకుమార్ రెడ్డి, ఇసిఇ విభాగాధిపతి డా. జి. హరినాధ్ రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త జి. నాగార్జున రెడ్డి, అధ్యాపకులు, ఇంజనీరింగ్ ద్వితియ సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

## ఆరవ ఎండోమెంట్ లెక్చర్ ఏర్పాటు



**తిరుపతి (మహిళావర్సిటీ), డిసెంబర్ 8 ప్రభాతవార్త :**
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంగ్లీషు విభాగం ఆధ్వర్యంలో విశ్రాంత ఆచార్యులు, విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వీణా నోబుల్ దాస్ ఆరవ ఎండోమెంట్ లెక్చర్‌ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి బెంగళూరు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ చిత్రా పణికర్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సాహిత్యం, సంస్కృతి అంటే ఏమిటీ అనే ప్రాథమిక భావనలను స్పృశిస్తూ, ఆ కాలంలో క్లాసికల్, ప్రజాదరణ పొందిన వాతావరణాన్ని విశ్లేషించినప్పుడే ఒక యుగం యొక్క ఉపన్యాసం అర్థమవుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనురాధ మాట్లాడుతూ ప్రొఫెసర్ వీణా నోబుల్ దాస్ దార్శనికురాలని, ఆవిడ ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రొఫెసర్ వైఎస్ శారద, ప్రొఫెసర్ వీణా నోబుల్ దాస్ ఒక విద్యావేత్తగా అడ్మినిస్ట్రేటర్‌గా విభాగానికి విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి. హరి పద్మారాణి, ప్రొఫెసర్ ఎం. నీరజ, ప్రొఫెసర్ మధుజ్యోతి, డాక్టర్ యువశ్రీ ప్రొఫెసర్ కె. సుమకిరన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బకాయిలు ఉన్న దుకాణాలకు తాళాలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



పట్టణంలోని పురపాలక సంఘ షాపింగ్ కాంప్లెక్స్‌లో అధిక మొత్తంలో బకాయిలు ఉన్న దుకాణాలకు శుక్రవారం కమిషనర్ ఎం.రమేష్‌బాబు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారి పిఎంవి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తాళాలు వేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్‌లో అధిక మొత్తంలో బకాయిలు ఉన్న దుకాణాల యజమానులకు పలుమార్లు నోటీసులు జారీచేసినా స్పందించకపోవడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అధిక మొత్తంలో బకాయిల ఉన్న దుకాణాలకు తాళాలు వేశామన్నారు. బకాయిలు వెంటనే చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. నారాయణరెడ్డితో పాటు ఆర్ఐలు రవికాంత్, బాలచంద్ర, సిబ్బంది హరికృష్ణ, బాలాజీ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో తిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం తిరుపతిలోని తాతయ్య గంగమ్మగుడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఘనంగా స్వాగతం పలికారు. కార్తీక మాసం సందర్భంగా తిరుపతి గంగమ్మ గుడి ధర్మకర్తల మండలి చైర్మన్ గోపియాదవ్ కుటుంబసభ్యులతో కలసి స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వీరికి దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామివారి శేషవస్త్రాలు అందించి వేదపండితుల ఆశీర్వచనాలు అందించడంతో పాటు స్వామిఅమ్మవార్ల చిత్రపటాలు అందించారు. కార్యక్రమంలో వేదపండితులు శ్రీనివాసశర్మ, హేమంత్‌కుమార్, జోష్‌శర్మ, శివకుమార్‌శర్మ, మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ప్రజాస్వామ్యాన్నికి తూట్లు

-గతంలో 35 వేల దొంగ ఓట్లు గుర్తించి ఫిర్యాదు
-దొంగ, బోగస్ ఓట్లును ఏరివేయకపోతే రెండు రోజుల్లో అమరణ దీక్ష
-ఇది నీతికి అవినీతికి మధ్య యుద్ధమే

**తిరుపతి టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో కానీ, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కానీ ఎక్కడా లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజాస్వా మ్యాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తూట్లు పొడుతున్నారని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని మండిపడ్డారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 6 నెలలుగా నాతో పాటు నా సతీమణి పులివర్తి సుధారెడ్డి, నా కుమారుడు వినీల్ పార్టీ నేతలతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా 35 వేల దొంగ ఓట్లు గుర్తించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఆధారాలతో ఏఈఆర్ఓ, బిఎల్ఓ, ఈఆర్‌డి, కలెక్టర్, ఆర్‌డిఓలకు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు ఓట్లు తొలగించాలని ఎన్నికల అధికారి కోలా భాస్కర్ ఆదేశించారు. శ్రీ విద్యానికేతన్ విద్యా సంస్థలలోని విద్యార్థులు ఓట్లు తొలగించలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే సొంత పంచాయితీ తుమ్మలగుంటలో ఫోటోలు లేని ఓట్లు 60కు పైగా ఉన్నాయన్నారు. వీటన్నింటిపై మళ్లీ ఫిర్యాదు చేసిన ఉపయోగం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, మధు, గౌస్ భాషా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం కన్వీనర్‌గా లోకేష్‌రెడ్డి నియామకం

**తిరుపతి టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**
ఆమ్ ఆద్మీ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం కన్వీనర్‌గా ఐరాల లోకేష్ రెడ్డి నియమించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట చలపతి, తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వానే మాట్లాడుతూ ఐరాల లోకేష్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ కన్వీనర్‌గా కొనసాగుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజాదారణ పొందుతూ రాబోవు ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం నుండి లక్షల ఓట్ల మెజార్టీతో ఆమ్ ఆద్మీ పార్టీని గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, మంచాల శేఖర్, సుబ్బయ్య, బాబు, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో హరిద్వార్ పీఠం స్వామీజీ

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం హరిద్వార్ పీఠం స్వామీజీ విచ్చేశారు. ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు ఆలయ దక్షిణగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో వెలసిన శివయ్యను, అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయంలోని దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించి శ్రీకాళహస్తీశ్వరస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో వేదపండితులు శ్రీనివాసశర్మ, హేమంత్‌కుమార్, జోష్, శర్మ, శివకుమార్‌శర్మ మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



రక్తదానం ప్రాణదానంతో సమానం అని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలాఆనంద్‌కుమార్ అన్నారు. శుక్రవారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మరియు పరివర్తన ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ హేమశేఖర్, ఆపరేషన్ మేనేజర్ బాలచంద్ర మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోలా ఆనంద్‌ను సత్కరించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది రక్తం అందక మృతిచెందుతున్నారని రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. ముఖ్యంగా యువత రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి జగన్‌కు సాదర స్వాగతం





**తిరుపతి,డిసెంబర్ 8ప్రభాతవార్త:**
తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన బాధితులను ఓదార్చడానికి శుక్రవారం తిరుపతి విమానాశ్రయంకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేరుకున్నారు. వాకాడు మండలం బాలిరెడ్డిపాలెంకు వెళ్ళేముందు విమానాశ్రయంలో సిఎం జగన్‌కు రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి ఆర్‌కె రోజా, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, అనంతపురంరేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి,జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. కొద్దిసేపు వరదల నష్టం, బాధితులకు సహాయంపై సిఎం చర్చించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**రేణిగుంట, డిసెంబరు 8 ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లాలో మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ముఖ్య మంత్రితో పాటు రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత వచ్చారు. జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కళత్తూరు నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టూరిజం సాంస్కృతిక, యువజన శాఖ మంత్రి రోజా, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, డీఐజీ అమ్మిరెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, తిరుపతి ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

## శ్రీచెంగాళమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**సూళ్లూరుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలను శుక్రవారం లెక్కించారు. మొత్తం 82 రోజులకు గాను 41 లక్షల 6 వేల 932 రూపాయలు హుండీల ద్వారా నగదు లభించినట్లు తెలిపారు. అలాగే విదేశీ కరెన్సీ యూఎస్ఎ డాలర్లు 124, యూఏఇ దిరామ్స్ 75, నేపాల్ 10 రూపాయలు ఆదాయం చేకూరింది. ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్‌కుమార్, మాజీ సభ్యులు ముంగర అమరావతి, దేవస్థానం సిబ్బంది, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, విశ్రాంత బ్యాంకు ఉద్యోగులు, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాసబాబుల పర్యవేక్షణలో, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో లెక్కింపు పూర్తి చేశారు.

## ఎలక్ట్రికల్ బర్నింగ్ మిషన్ కొరకు రూ.40లక్షల విరాళం

– ఆర్యవైశ్య సంఘ సభ్యులకు అందజేసిన జిజెఎం ట్రస్ట్ చైర్మెన్ జగన్మోహన్



**చిత్తూరురూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త:**
చిత్తూరు పట్టణం కైలాసపురం వద్ద ఆర్యవైశ్యులు, లయన్స్‌గోల్డ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కైలాసధామం స్మశాన వాటికలో అత్యాధునిక ఎలక్ట్రికల్ అథారిటీ బర్నింగ్ మిషన్ కొరకు రూ.40లక్షల విరాళంను జిజెఎం ఛారిటబుల్ ఫౌండేషన్ చైర్మెన్ గురజాల జగన్మోహన్ అందజేసారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పులివర్తినాని, మాజీ ఎమ్మెల్సీ దొరబాబుల ఆధ్వర్యంలో నిర్వాహకులకు విరాళాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జగన్మోహన్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు, లయన్స్ క్లబ్ సభ్యుల కోరిక మేరకు ఒక మంచి కార్యక్రమం కోసం మా పార్టీ నాయకులతో కలసి జిజెఎం ట్రస్ట్ తరపున విరాళం అందజేయడం జరిగిందని. అలాగే తెలుగుదేశం పార్టీ గౌరవాన్ని, చిత్తూరు నియోజకవర్గంను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కఠారి హేమలత, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్యవైశ్యసభ్యులు, లయన్స్‌క్లబ్‌సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భర్తను హత్య చేసిన...భార్యకు యావజ్జీవ కారాగార శిక్ష

**కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



వేరే వ్యక్తితో తనకు అక్రమ సంబంధం ఉందని అనుమానిస్తున్న భర్తను హతమార్చిన భార్యకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారని కుప్పం అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపారు. కుప్పం పట్టణం రామచంద్రారోడ్‌లో నాగరాజు, నీలమ్మ దంపతులు నివాసం ఉండేవారన్నారు. అయితే నీలమ్మ వేరే వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉందని భర్త నాగరాజు ఇబ్బంది పెడుతున్నాడని భావించిన నీలమ్మ 2016 సంవత్సరం ఫిబ్రవరి 5వతేది రాత్రి తన భర్త నాగరాజు ని ద్రిస్తున్న సమయంలో అతని మెడకు తాడు బిగించి హతమార్చిందన్నారు. ఈసంఘటనపై కుప్పం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. నీలమ్మను అరెస్ట్ చేసి జైలుకు తరలించామన్నారు. ఈ కేసులో చితూ_రు మొదటి అడిషనల్ కోర్టు న్యాయమూర్తి సాక్షులను విచారించి శుక్రవారం నీలమ్మకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారన్నారు.

## వయసు సడలింపు జిఒను కొట్టి వేసిన హైకోర్టు

– సహాయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ నియామకంపై తీర్పు!

**కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**
ద్రవిడ విశ్వవిద్యాలయంలో బోధనేతర విభాగంలో పనిచేస్తున్న వ్యక్తిని వయసు సడలింపు ఇస్తూ సహాయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఇచ్చిన వయసు సడలింపు ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై కిరణ్‌కుమార్ అనే వ్యక్తి హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది చల్లా శివశంకర్ ఈ కేసు గురించి తన వాదనలు వినిపించారు. రాజేష్‌కుమార్‌రెడ్డికి ప్రభుత్వం వయసు సడలింపు ఇస్తూ ఉత్తర్వులను గతంలో జారీ చేసింది. సహాయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా నియమించేందుకు 39ఏళ్ల గరిష్ట వయోపరిమితిగా ఉండగా ఆయనకు 41 ఏళ్ల వయసులో నియమించారు. దీంతో ఈ అంశంపై కిరణ్‌కుమార్ గతంలోనే కోర్టును ఆశ్రయించారు. దీంతో తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ప్రభుత్వం ఇచ్చిన వయసు సడలింపు ఉత్తర్వులను నిలిపేయాలని మరలా ఈ కేసును ఈనెల 29న విచారిస్తామని హైకోర్టు గురువారం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## వైకుంఠద్వార దర్శనాలకు

22న తిరుపతిలో టైమ్‌స్లాట్ టోకెన్లు -ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్!
-సామాన్యభక్తులకే వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:**



ధనుర్మాసంలో ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో వైకుంఠ ద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. తిరుమల ఆలయంలో ఈనెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి,24న ద్వాదశి పర్వదినాలతో బాటు జనవరి 1వతేదీ వరకు పదిరోజుల పాటు వైకుంఠద్వారాన్ని తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తారు. ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 94 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేయనున్నారు. డిసెంబర్ 23వతేదీ నుంచి జనవరి 1వతేదీ వరకు తిరుమలేశుని ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు, వృద్ధులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేయడం జరిగింది.

## బాధితులకు మంత్రి రోజా ట్రస్ట్ ఆర్థిక సాయం

**పుత్తూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :**



గత కొంతకాలంగా అనారోగ్యంతో వున్న నగరి రూరల్ మండలం ముడిపల్లి దళితవాడకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాబు గురువారం మృతి చెందారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. వైఎస్సాఆర్ ఆరోగ్య బీమా ద్వారా బాధిత కుటుంబానికి ఒక లక్ష రూపాయలు అందించారు. రోజా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు. అలాగే ముడిపల్లి ఎంపిటిసి సులోచనమ్మ భర్త కృష్ణయ్యను పరామర్శించారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. రామ్‌ప్రసాద్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వైద్య ఖర్చుల నిమిత్తం రోజా ఛారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అమరలో మోకాలు తుంటి ఎముకలకు శస్త్ర చికిత్సలు

-పేద ప్రజల కోసమే అమర ఫౌండేషన్



**రేణిగుంట, డిసెంబరు 8 ప్రభాతవార్త:**
అమర ఆస్పత్రిలో మోకాలు తుంటి ఎముకలకు(హిప్) అధునాతన పద్ధతిలో శస్త్ర చికిత్సల నిర్వహిస్తున్నామని అమర ఆస్పత్రి చైర్మన్ డా. ప్రసాద్ గౌరినేని స్పష్టం చేశారు. రేణిగుంట మండలంలోని కరకంబాడి సమీపంలో గల అమరరాజా పారిశ్రామిక కర్మగారం ఆడిటోరియంలో శుక్రవారం మోకాలు తుంటి ఎముకలకు(హిప్) శస్త్ర చికిత్సల అంశంపై అంతర్జాతీయ సమావేశం అమర ఆస్పత్రి చైర్మన్ డా. ప్రసాద్‌గౌరినేని ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భారతదేశం, అమెరికా తదితర దేశాల నుంచి ప్రముఖ ఎముకల కీళ్ళ వ్యాధి వైద్యనిపుణులు హాజరయ్యారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ హిప్‌పై ఇప్పటికే రెండు శిక్షణ శిబిరాలు నిర్వహించామన్నారు. మూడవ శిక్షణ శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. హిప్ మొదటి శిక్షణలో మోకాలు, తుంటి ఎముకకు బటన్ హోల్ ద్వారా చికిత్స చేసే విధానం గురించి తెలియజేశామన్నారు. అమెరికాలో హిప్‌పై తనకున్న ప్రావీణ్యం ద్వారా భారతదేశంలోని డాక్టర్లకు శిక్షణ ఇవ్వాలని ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రెండు, మూడు రోజుల్లో తుంటి ఎముకలకు కోతలు ద్వారా శస్త్ర చికిత్సలు చేసే విధానంను తెలియజేస్తామన్నారు. హిప్ శస్త్ర చికిత్సల శాస్త్రీయ విధానాన్ని భారతదేశంలో ఉన్న డాక్టర్లకు తెలియజేయడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. పేద ప్రజల కోసం అమర ఫౌండేషన్‌ని ఏర్పాటు చేశామన్నారు. రాబోవు రోజుల్లో అమర ఫౌండేషన్‌ను బలోపేతం చేసి పేద ప్రజలకు చికిత్సలు అందుబాటులోకి తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో అంతర్జాతీయ వైద్యులు డా. విటకెన్, డాక్టర్ ఎన్‌జీయూఎన్ నూన్ ట్రొంగ్, భారతదేశ ప్రముఖ ఆర్థో పెడిక్ సర్జన్ డా.జగదీష్, అమర ఆస్పత్రి చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వేణుగోపాల్, ఏజీఎం శ్రీధర్, అమర ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ నరసింహారావు, అమర ఆస్పత్రి పీఆర్‌వో మునినాథం, భారతదేశం, అమెరికా తదితర దేశాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు.